బుల్లెమ్మను గురించి తెలుసుకుంటే, బుల్లెమ్మ బస్సులో అంతకుముందులేని అందం కనిపించింది. బుల్లెమ్మ కథ యెంత అందమైనదో మరి!

**విశాఖపట్నంలో సిటీబస్సులు జాతీయం చెయ్యకముందు, ఒకరాత్రి ఏడు గంటల ఐదు నిమిషాలకు పూర్ణా మార్కెట్ దగ్గర ఒక బస్సు ఆగింది.**

అక్కడనించి గోపాలపట్నం వెళ్ళవలసిన బస్సు. అయినా ఆ ముందు స్టాపులోనే మనుషులు నిండిపోయారు. బస్సు ఆగగానే తోపులాట ప్రారంభమైంది. బుట్టలతోనూ, తట్టలతోనూ కొందరైతే, సంచులని నింపుకుని మరికొందరు. చేపల కంపు కూడా వేస్తోంది. ఎందరైనా ఫరవాలేదన్నట్లు క్లీనరు మనుషుల్ని లోపలకు తోసేస్తున్నాడు.

ఈ రద్దీ యిలా వుంటుందని తెలుసుకున్న నేను ముందు స్టాపులో యెక్కాను. అక్కడా నాకు చివరి సీటులో నే కూర్చోడానికి జాగా దొరికింది. నా ప్రక్కన కార్నర్ సీటులో అదే బస్సు చివరిసీటు-వొకడు కూర్చున్నాడు. వాడు మాటాడకపోయినా వాడికళ్ళు మాటాడేస్తున్నాయి. చేతులు కాస్త అప్పుడప్పుడూ వణుకుతున్నట్లున్నా, పెదాలు వణకటంలేదు. వారం రోజులై గెడ్డం గీయనట్లుంది. అజీర్ణం చేసిందో లేక ఆకలి మెండుగా వుందో, అప్పుడప్పుడు తేనుపులు తీస్తున్నాడు. ఒకొటొకటిగా వెలిగిస్తున్న బీడీలు వొంటికి వ్యాధి తెచ్చిపెట్టినట్లు అప్పుడప్పుడు అదేపనిగా దగ్గుతున్నాడు. టికెట్ తీసుకోకపోయినా, గుడ్డలు సరిగ్గా లేకపోయినా గుడిలో దేముడిలా తిష్ఠవేసుకుని కూర్చున్నాడు.

బస్సు డ్రైవరు, కండక్టరు, క్లీనరు ముగురూ ఆ రద్దీలో అలనాటి రాజుగారి ముగ్గురు సేవకుల్లా వున్నారు.

పిలిస్తే పలుకనివాడు కండక్టరు.

స్తంభం చాటుగాడు డ్రయివరు.

అదేపోతగాడు క్లీనరు.

క్లీనరే "జరగండీ - సర్దుకోండీ" జలపాతంలా అరుస్తూ మనుషులను ముట్టుకుని తోస్తూ కుక్కుతున్నాడు బస్సులో.

"ఎవరి దేవులాట ఆలదైతే - మరి యీ తోపులాట, తన్నులాట తప్పదు" అన్నాడొక పాసింజరు సర్దుకుంటూ.

"రాజుగారి సేవకుడు తోసేస్తున్నాడు. మన అవసరం మరి, మాటాడలేం" అన్నాడొక పెద్దమనిషి.

"రాజుగారి సేవకుడనకండి. ఇదెవరి బస్సు?"

"బుల్లెమ్మ బస్సు" అందుకున్నాడొక యువకుడు.

"బుల్లెమ్మ సంగతి యెవరికి తెలీదు?" మాట కలిపాడు వాడి మిత్రుడు.

బస్సు యీ మాటతో కదిలింది. మనుషులు ఫుట్‌బోర్డ్ మీద నిల్చొని వ్రేలాడుతున్నారు.

"బుల్లెమ్మ ఈ బస్సునాగే వుంటాది" మళ్ళీ మొదలు.

నా ప్రక్కనున్న బీడీమనిషి ఆ యువకునివేపు తీక్షణంగా చూశాడు. వాడి చూపును ఆ యువకుడు అంనుకున్నా అది గుడ్డివాని బెదరింపులా అనిపించిందేమో "ఇలాగే ఓవర్‌లోడ్ చేసుకునే బస్సు కొన్నది" అనగానే బీడీ మనిషి చప్పున లేచి ఫడీమని చెంపపెట్టు వాడికి తగిలించాడు- ఐదేళ్ళు అంటుకుపోయినట్లు.

ఇద్దరూ తాగినవాళ్ళే. ఒకరి నొకరు తోడు కోరుకునే బదులు, ఒకడు తను వాగినదే పాట అని అరిచాడు. ఇంకొకడు తను ఆడినదే ఆట అనుకున్నాడు. ఇద్దరూ తాగినవాళ్ళే. వీళ్ళ తప్పులకు తగవులేదు. అయినా తగవు పెరిగిపోయింది. బస్సు ఆగిపోయింది.

నేను అడ్డుకోకపోతే బీడీమనిషి ముక్కు చిదికిపోను. నడుం విరిగిపోను. ఐనా బీడీ మనిషి అంత మనోహరంగా తిట్టగలడని



అనుకోలేదు. ఆ తిట్లలో బూతులున్నా, అందం వుంది, కవిత్వం వుంది, తిట్లు సాధారణంగా గాలికిపోతవి. కానీ కొన్ని తిట్లు నా మనసులో నిల్చిపోయాయి.

"ఇవి చెయ్యి దెబ్బలు కావురా చెప్పు దెబ్బలురా."

"దెయ్యాన్ని రేపి, ?లాలు అంచమిచ్చి మి అమ్మ రంకుబోయి నిన్ను కన్నాదిరా.

"నీ మసగ కన్నుకి, యెదవా, ఆడపడుచు

అసలు అందం యెక్కడానుతాదిరా....?"

రాయలేని తిట్లుకూడా వున్నాయ్. ఐనా అవి రంజుగా వున్నాయ్. పదుగురూ చేరటంవల్ల యెలాగో సద్దుమణిగినా, యువకుడు యింకా పళ్ళు బిగిస్తున్నాడు. పళ్లు సరిగ్గా పూర్తిగా లేకపోయినా బీడీ మనిషి పెదాలు నొక్కుకుంటున్నాడు. బస్సు మళ్ళీ కదలింది. బీడీపొగ నన్ను వుక్కిరిబిక్కిరి చేస్తోంది. నేను అడ్డుకొని తన కోపం కొరివిలా అంటుకోకండా చేశానని కామోసు, ఆ యువకుడు నా వేపు కొరకొరా చూస్తున్నాడు. వీడింకేమైనా చేస్తాడేమోనని నా జాగ్రత్తలోనేనుంటున్నాను. ఇటు ప్రక్కవాడు దిగగానే ఆయువకుడు నా ప్రక్కలోనే కూర్చున్నాడు. బీడీమనిషి కూసిరాగాలు తీసుకుంటున్నాడు.

కొంతదూరం పోయాక యువకుడితో

"నీ పేరు?" అడిగాను.

"అరవై రూపాయల అప్పు యిస్తావా చెప్తా" నన్నాడు.

తొలిసారి తమాషా మనుషులిద్దరి మధ్య కూర్చున్నాననిపించింది.

"ఆరగించడానికేనా అప్పు అడుగుతున్నావ"న్నాను.

"ఆ శంక నీలో వుంటే వద్దులే. నీ పక్కన బీడీ మనిషికి కామెర్ల రోగం వచ్చిందా?" అన్నాడు.

"ఎందుకా సంశయం?" అన్నాను.

"ఆ రోగం నమ్మరానిది. ఆ రోగం వున్న మనిషి సరిగ్గా సూడనేడు."

మెల్లగా వాడి చెవిలో గొణిగాను.

"నీకు బుల్లెమ్మ బాగా తెలుసా?"

"మా వూరి మనిషేనండి. దాని సంగతి యెవరికి తెలీదు?"

'నాకు తెలియదు. చక్కగా వుంటుందా?'

"ఆ సక్కదనంతో యెందరినో సిక్కుల్లో పెట్టేసిందండీ."

"ఏం చేసింది?"

"అది గువ్వలా కిల్లీ బడ్డీ మీగ కూర్సుంటే, మేడెక్కిన మారాజే దిగొచ్చేవాడు."

బీడి సింపతీపొంది, బుల్లెమ్మ గురించి వివరంగా తెలుసుకోవాలని.

"నిజంచెప్పి అనవసరంగా లెంపలు కాసావు" అన్నాను.

జీవితంలో మనం ప్రధానంగా చేయవలసింది, దూరంగా చీకటిలో వున్నదాన్ని వెదకటం కాదు. చేతిలో స్పష్టంగా కనిపించేదానిని ఉపయోగించడం.

—కార్లయిల్

ఒక వ్యక్తిని సంపూర్ణంగా ప్రేమించడం నేర్చుకుంటే మానవులందరినీ ప్రేమించడం సాధ్యపడుతుంది. మానవ హృదయం స్వర్గం లాంటిది. సూర్యునికి మంచు బిందువైనా, మహా సముద్రమైనా ఒకటే.

—రిచర్డ్

"తమరు అడ్డుకున్నారు. లేకపోతేనా ఆడని సింతసిగురు పచ్చడి చేసేద్దును."

"ఇంతకీ బుల్లెమ్మ చేసిన తప్పు పని?"

"మగాళ్ళు తిరగక సెడతారు, ఆడది తిరిగి సెడతాది."

"బుల్లెమ్మ తిరిగి చెడిందా?"

"అబ్బో! అదెక్కడండీ?నాంచారమ్మ. ఎన్నెల్లా ఎదుగుతూ సివరికి సిగ్గునేక అమాస అయిపోనాదండీ."

"ఎందరినో నీటముంచి డబ్బు చేసుకుందంటావు."

"నీట ముంచడం కాదండీ. నవ్వుతూ గొంతుకలు కోసేసి ఈనాడు పెద్ద రాణీ నాగ యేలుబడి సేస్తంది. ఈ మగాళ్ళంతా దానియెదర బోర్లా పడ్తారండి."

"పిల్లలు లేరా?"

"అది పాడుబడ్డ బీడు. పంటెక్కడ పండుతాది?"


"పిల్లలు దక్కలేదా?"

"నోటికి తీపి, పొట్టకు చేదు అన్న సామెత యినలేదా? వగలు మాటలతో మగాల్ని మింగే స్త్రీ నిప్పుని నీళ్ళలో ఒడేసినట్టే లెఖ్ఖ."

"దగ్గరకెళ్ళిన ప్రతి మగాడూ దాసుడై పోయాడా?"

"దూలంలా సేవదేరి యెల్లినోళ్ళు, యెదురుపుల్లలా వంగిపోనారండీ. అంతదేం జరీసు మనిషి."

ఒక వైపు లోకానికి ప్రతినిధి- ఈ యువకుడు. ఇతను నాతో యేం చెప్పాడో లోకులు ఆమె గురించి అచ్చంగా అలాగే అనుకుంటున్నారు. వీడు, ఆమె బయట శృంగారంచూసి, లోన వికారం సృష్టించుకున్నవాళ్ళ ప్రతినిధి. వీడు - పేరు చెప్పలేదు. అప్పు అడిగి ఆరగించాలన్న మనిషి. జనంలో మనిషి. జనాకర్షకం ... అన్నట్లు అందలమెక్క అస్తున్నాడు.



# ఏకత్వంలో భిన్నత్వం




వాడు—
కాలసుందరి కమ్మని కౌగిలిలో తీయని కలలు కంటున్నాడు.
ఖుషీ కారులో సినీస్టార్‌లా జల్సాగా తిరుగుతున్నాడు.
కారు చౌకైన పైసాల్ని ఖరీదైన విలాసాల కోసం ఖర్చుపెడుతున్నాడు.
హమేషా హేపీ హర్మ్యాలలో హంసతూలికా తల్పాలపై పవ్వళిస్తున్నాడు.
వీడు—
కాల రక్కసి కరకు కౌగిట్లో దుర్భరావేదనలు పడుతున్నాడు.
సమస్యల పెనుతుఫానులో చుక్కాని లేని నావలా బిక్కరిస్తున్నాడు.
ఖరీదైన పైసా కోసం కాయకష్టాన్ని కారుచౌకగా ఖర్చుపెడుతున్నాడు.
హమేషా చింతల గుడిసెల్లో చితిమంటల బొంతపై పడుకొంటున్నాడు.

వీడు ఆకాశరామన్నకాడు. అసూయను ఆయుధం చేసుకుని ఈ ఆడదాన్ని ముందుకు తోస్తున్నవాడు. అన్నమానం అరిచే పిల్లిలాంటివాడు. ఈ ఆడది వంగి వస్తే, వయసు వరసా మరచిపోయి పాలకు పరిగెత్తిన పిల్లిలా పరుగెత్తుతాడు. బుల్లెమ్మను చందమామతో పోల్చినా, చంద్రుని చూచిన కుక్కలా మొరుగుతున్నాడు.

తప్వగా తవ్వగా తథ్యం తేలుతుందనుకున్నాను. బస్సులో యిరిగాయన చెప్ప దలచిందంతా చెప్పేశాడు. పొరుగాయన పలకరించినా పలకలేదు. ఇద్దరిగోడూ వింటేగానీ ఈ విరాటపర్వంలాంటి కథను తెలుసుకోలేను. బుల్లెమ్మను ద్రౌపది అనలేనుగానీ అంత చాకచక్యంవున్న ఆడదని నా విశ్వాసం. ఒంటెనించి బయటపడ చిగిర్చాటానికి అంతులేని ఆశను అండదండలు చేసుకున్నా, అడుగులు జాగ్రత్తగా వేస్తోందని వూహించుకున్నాను. అందుకే అడిగాను.

"ఇప్పుడు బుల్లెమ్మకు మొగుడు లేడా?"

"వున్నాడండీ. వీడు ఐదోవాడు. నామ్‌కా వాస్తే."

"అంటే"

"వాడిమాట నెగ్గదండీ."

"ఎంచేత?"

"ఆడి గొంతుక దీనిలా పెగలదండీ."

"అంతేనా? లేక ఏదైనా మందూ మాకూ పెట్టేసిందా?"

"దానిఅందమే మందండి. దానిఒళ్ళు పొందికే మాకండీ."

"ఇంకా చిన్న వయసేనా?"

"దాని వయసోళ్ళకి జుత్తులు నెరసి పోతన్నాయిగానీ- దీని జుత్తు బొగ్గు నలుపండి. దీనిది కాయ శరీరమండీ."

"బాగా ముస్తాబవుతుందా?"

"అద్దశేరు పసుపు రాయదు. అద్దాల చీర కట్టదుగానీ ఆరంజ్యోతిలా మెరుస్తాదండీ."

ఇప్పుడనుకున్నాను. ఈ విరాట పర్వంలో కీచకుడంటూ వొకడులేడు. వీడు అప్పుడిగి ఆరగించాలన్న వీడిపేరు కీచకుడు. ఈ లోకంలో బుల్లెమ్మకు యెందరో కీచకులున్నారు. ఈ కీచకుడు బస్సుదిగి పోయాడుగానీ ఈ బీడీ మనిషి దిగిపోలేదు. నా కెందుకో ఈ మనిషి. ఈ బీడీమనిషి వయసు మళ్ళినా అలా కనపడటంలేదు. చేతులు వణుకుతున్నా అంత గట్టిగా చెంపపెట్టు పెట్టగలిగే బలం వీడికి వుంది. వాగే నోరుకాదు. మౌనంగా తొడ చరిచి శత్రువుని చిత్తుచేసేవాడిలా వున్నాడు. తిట్టినా ఒక రీతిలో తిట్టున్నాడు. బీడీ పొగైనా ఒక రీతిలో వదులుతున్నాడు. దగ్గినా ఒక పాషన్‌లో దగ్గుతున్నాడు.

ఈ బీడీ మనిషి ఈ విరాటపర్వంలో భీముడెందుకు కాకూడదనిపించింది. నా వుద్దేశంలో బుల్లెమ్మకూ, వీడికీ యేదో సంబంధం వుంది. లేకపోతే యెవరికీ లేని బాధ వీడికెందుకు?


ఎలాగైనా యేదో గుట్టు లాగుదామని,

"ఎక్కడుంటున్నా" వన్నాను.

జవాబు చూపులే.

"బుల్లెమ్మ బస్సులో పనిచేశావా?" అడిగాను.

అవునన్నట్లు తల వూపాడు. ఈ బీడీ మనిషి వయసులో యెలా వుండేవాడో నా వూహలో కనిపించాడు. తిరిగిన మీసాల మీద నిటారుగా నిల్చున్న ముక్కు. ఆ కళ్ళు వ్యామోహనమైనవి. ఆ జుత్తు అప్పుడూ యిలాంటి వుంగరాల జుత్తే. ఇతనిలో నాటకంలో నాయకుడికి వుండే హుందా వుంది. కళ్ళులేని కామంతో బుల్లెమ్మ వెంటపడుతున్నవాడు, గుణంతో త్రోవలో నిల్చున్న యీ బీడీ మనిషి, యెదరగానున్న బురదగుంటలో కూలిపోకుండా ఆపాడేమో? దానికి కృతజ్ఞతగా, చాటుమాటుగా చెక్కిళ్లు అందిచ్చి, చక్కలిగింతలు పెట్టి, శృంగారం తేనెలా కురిపించిందేమో? అందుకే బుల్లెమ్మ చేస్తున్న యేపనీ సొంతంగా. యింపుగా



ఒక మంచి పని జీవితపథంలో ఒక మంచి విత్తనాన్ని నాటుతుంది. అది ఆ తర్వాత మహావృక్షమై నీకు నీడ నిస్తుంది.

—యఫ్. డబ్ల్యూ. రాబర్ట్‌సన్

విషం ఒక్కసారే తన ప్రభావాన్ని చూపుతుంది. కాని ఒక చెడ్డ పుస్తకం చాలా కాలం వరకు మనస్సును విషమయం చేస్తూనే వుంటుంది.

—జాన్ ముర్రే

వీడికి కనిపిస్తోం దేమో?

నేనెమన్నా మూతికి మరమేకు వేసుకున్నట్లున్నాడు. మాటలు చెప్పే మొనగాడు కాడు. వేషం చూస్తుంటే ఒకరికి పూట బత్తెం యివ్వగలిగే పుణ్యాత్ముడిలానూ లేడు. పనిలేకండా పరాకుగా తిరుగుతూ. పుషాటునిచ్చే నిషాతోనున్నాడు. ఏ సందులో ఈ రాత్రిమీద దూరుతాడో తెలుసుకుందామని. నా సొపు కాకపోయినా వాడితోపాటు దిగిపోయాను. మేం దిగినచోట రోడ్డువార పెంటకుప్ప వుంది. దిగుతూ జారిపోతూ ఆ పల్లం నేలలో పడ్డాడు. చప్పున లేవనెత్తాను. చేతులు వణుకుతున్నాయ్.

"లేవనెత్తావా బాబూ? మనిషన్న వాడెప్పుడూ మాణిక్యమే"

"అయితే ఆ కీచకుడ్ని యెందుకొట్టావ్?"

బీడీమనిషి ఫక్కున నవ్వి. బీడీ వెలిగిస్తూ.

"మంచిపేరే పెట్టావ్." ఒక దమ్ము లాగి "మనుషుల్లో కొందరు అప్పుడప్పుడు మన్ను మింగిన పాముల్లా పాకుతారు. కానీ మనిషన్న మాటలోనే మంచివుంది"

"మంచి అన్నది వుంటేగానీ వాడిప మనిషిజన్మ కాదనా మీ ఉద్దేశం?"

"మనిషి పుట్టుక దొడ్డ పుట్టుక. దయ లేకపోవడం అంటూ మనిషికి తెలీదు."

"ఏదో వికారిపై దయ లేవ్వక మనిషికి వుంటాదంటారు?"

అతను జవాబివ్వకండా నడుస్తున్నాడు. మళ్ళీ అన్నాను. "అడివి జంతువుకే దయ లేదంటారు!"

"జంతువులను మనిషి మధ్యకు యెందుకు తెస్తావ్?"

"మరెవర్ని తేవాలి?"

"మనుషుల మధ్యకు చీటికి మాటికి యెవరొస్తారో వాళ్నితే."

నాలుగడుగులు వేశాక వీధి మెర్క్యురీ బల్బు లైటులో అతనిముఖం గంభీరంగా కనపడింది.

"దేముడే వస్తాడు" అన్నాను.

పెద్ద నిట్టూర్చి.

'మనిషికాదు. దేముడే నాకు క్రూరుడు' అన్నాడు.

"ఎలా?"

"నాది నలబయ్యేళ్ళ సార్వీసు. ఒక్క యాక్సిడెంటు లేని సార్వీసు. చక్రాన్ని నమ్మాను. పాసింజర్లు నన్ను నమ్మారు. ఒక్కడే కొడుకు. పెద్దవాడయ్యాడు. నాకు సుఖపెట్టామనుకునే సమయానికి నాలా చక్రం పట్టుకున్నవాడే మట్టిం చేశాడు. తప్పు చెయ్యాని నాకే దేముడు కసాయోడయ్యాడు. నా పెళ్ళమే బతికుంటే పిచ్చిదైపోను. కొడుకు— గడించరాని కొడుకు. ఆడపిల్లలు ఆగి చూసిపోయే రూపు వాడిది. వాడి తలుపు మరచిపోవానికి తాగాను.



ఇటు చూసిన, అటు చూసిన

యిరువైపున దీపాలే!

—చిత్రం: పవని కుమార్, తెనాలి

తాగుతున్నాను హాయినిచ్చేది యీ తాగుడూ - యీ బీడీ పొగ...."

"వీటికి డబ్బెక్కడిదీ?"

"ఎందరి ప్రొప్రయిటర్ల దగ్గరో పని చేశాను. అంతా రామరామా అన్నారు. బుల్లెమ్మ మాత్రం రామరామా అని వూరుకోలేదు. నా చేతులు వణకడం చూసింది. బస్సు దిగిపోమన్నాది. దిగిపోయాను. ఇక అడుక్కుతిని బతకడమే అనుకున్నాను."

"నా బస్సు మీద నీ యిష్టం వచ్చినట్లు తిరుగు. నీ తిండీ, నీ బట్టా నీ బీడీలు, నీ తాగుడూ - నీ కింద నివు బతికినంత కాలం ఖర్చు నాదే' అన్నాది. బుల్లెమ్మ దయగల మనిషి. దేముడికన్నా గొప్పది. ఆ యమ్మమీద అడ్డ దిడ్డంగా కూస్తే అడాపెడా వాయించేసాను." ఏదో గొప్పపని చేసినట్లు నవ్వుకున్నాడు. ఇంకో బీడీ వెలిగించాడు. పొగ వదుల్తూ అలా ఆ మర్రి పాలెం సందులోనికి వెలిపోతుంటే కీచకుడ్ని చంపిన, భీమబలుడు నడుస్తున్నట్లే అనిపించింది. తరవాత నేను ముందుకు నడుస్తూ రోడ్డుమీద పోతున్నాను.

కొంతదూరం పోయాక బుల్లెమ్మ బస్సు తిరిగివస్తూ యెదురైంది. ఎంత చక్కని బస్సు? ఎంత వయ్యారంగా వస్తోంది. దీపాలు లోనా, బయటా ఘనంగా వెలుగుతున్నాయ్. "బుల్లెమ్మ" అని బస్సుముందు పెద్ద యింగ్లీషు అక్షరాలు రెండుప్రక్కలా వున్న రంగు బల్బుల వెలుగులో చెమీలతో చుక్కల్లా మెరుస్తున్నాయ్. ●

